# నిత్యాగ్నిహోత్ర విధానము

## ప్రస్తావన

**వే**దఋషులు అగ్నిహోత్ర విధానమైన అంతర్యామి పూజకు ప్రాధాన్య మిచ్చిరి. ఆ విధానమును లోకమునకు ప్రసాదించిరి. ఆస్తికులు, సత్త్వ గుణము కలవారు, నిత్యము స్నానముచేసి ఉదికిన వస్త్రములు ధరించు వారు, నోరున్న జీవములను చంపి తిననివారు ఎవ్వరైనను, ఏ జాతి వారైనను, ఏ దేశము వారైనను దీని ననుష్ఠింప వచ్చును. స్త్రీ పురుష భేదము దేహమునకే కాని దేహికి సంబంధించినది కాదు. గనుక, వేదమంత్రములం దెచ్చటను స్త్రీలు వేదము చదువ రాదని గాని, అగ్ని హోత్రము చేయరాదని గాని చెప్పబడలేదు కనుక, స్త్రీలు కూడ నిస్సంకోచముగా దీని నాచరింపవచ్చును. నిత్యము దీని నాచరించు వారు బ్రాహ్మణులు కనుక కుల భేదముల కిచ్చట తావు లేదు. షోడశోపచార పూజ చేయువారు దీనిని కూడ చేయవలెనా? యన్నచో సామర్థ్యమును, అవకాశమును బట్టి ఆచరించుకొనవచ్చును. అన్నియు నాచరింపలేనిచో నేమియు నష్టము లేదు. భక్తి, ఆత్మ సమర్పణము, శౌచము, సత్త్వజీవనమునకు ముఖ్య లక్షణములు. వానిని పెంపొందించు టకే ఎన్ని పూజలైనను. దినచర్య, ఆశ్రిత రక్షణమైన కుటుంబ పోషణము, స్వధర్మానుష్ఠానమైన వృత్తి ఉద్యోగాదుల నియమముల నుల్లంఘించి ఏ పూజలు చేయరాదు. కనుక బుద్ధిమంతులు అవకాశమును బట్టి ప్రాధాన్య విచక్షణతో మెలగి భవబంధ చ్ఛేదనము పొందవలెను.

–మాస్టర్ ఇ.కె.

## హోమము చేయుటకు కావలసిన సామగ్రి

1. గిన్నె
2. సమిధలు (సరుగుడు పుల్లలు)
3. రావి పుల్లలు
4. ఉత్తరేణి పుల్లలు
5. జమ్మి పుల్లలు
6. తెల్ల జిల్లేడు పుల్లలు
7. సరస్వతి ఆకు
8. మోదుగ మాడలు
9. తామరపువ్వు
10. తిప్పతీగ
11. పచ్చకర్పూరము
12. ఏలకులు
13. గంధం చెక్కలు లేక పొడి
14. కొబ్బరి కురిడీ ముక్కలు
15. ముద్దహారతి కర్పూరం
16. అగరువత్తులు
17. నేయి
18. నూనె
19. పసుపుకొమ్ము లేక పసుపు
20. తేనె.

# నిత్యాగ్నిహోత్ర విధానము

*(ఆచమనము చేయవలెను.)*

ఉత్తిష్ఠంతు భూతపిశాచాః । యేతే భూమి భారకాః । ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥

*(ప్రాణాయామము చేయవలెను.)*

శ్రీమాన్ ..............గోత్రః............నామ ధేయోహం, మమ ఉపాత్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం ఆయుర్వర్చో యశో ఫలాభివృద్ధ్యర్థం ప్రాతరగ్ని కార్యం సమిధాధానం కరిష్యే.

*(హోమపాత్ర లేక హోమ కుండములో మధ్యలో ముద్దహారతి కర్పూరం ముక్కనుంచి, మూడేసి సమిధలు త్రికోణాకారముగా ఏడు వరుసలు ఒకదానిపై నొకటి పేర్చి, నేయి, నూనెలతో తడిపి, అగరువత్తితో వెలిగించి, సమిధలకు అగ్ని రగుల్కొల్పిన వెంటనే నమస్కరించి)*

ఓం అగ్నిం వ్రతపతి మావాహయామి । స్థాపయామి । పూజయామి ॥


*(అక్షతలు జల్లి ఒక సమిధ నేతిలో ముంచి మంటలో వుంచి, నమస్కరించి)*

అగ్నిం ప్రజ్వలితం వందే జాతవేదో హుతాశనమ్ ।
సువర్ణ వర్ణ మమలం జ్వలంతం విశ్వతో ముఖమ్ ॥

*(అగ్నిహోత్రమునకు మూడువైపుల △ అక్షతలుంచవలెను. తరువాత అక్షతలు, జలము చేతిలోకి తీసికొని అగ్నిహోత్రము చుట్టును గుండ్రముగా చల్లి, నమస్కరించి)*

పరిత్వాఽగ్నే పరిమృజామ్యాయుషా చ ధనేన చ ।
సుప్రజాః ప్రజయా భూయాసం సువీరో వీరైః ॥
సువర్చా వర్చసా, సుపోషః పోషైః, సుగృహో గృహైః ।
సుపతిః పత్యా, సుమేధా మేధయా, సుబ్రహ్మ బ్రహ్మచారిభిః ॥

*(జలము తీసుకొని అగ్నిహోత్రము చుట్టును నాలుగు దిక్కులలో చతురస్రముగా క్రింది బొమ్మలో చూపిన విధముగా చల్లుచు)*




| | |
|---|---|
| అదితే అనుమన్యస్వ | *(ఉత్తరము నుండి దక్షిణమునకు చల్లుచు)* |
| అనుమతే అనుమన్యస్వ | *(తూర్పు నుండి పడమరకు)* |
| సరస్వతే అనుమన్యస్వ | *(దక్షిణము నుండి ఉత్తరమునకు)* |
| దేవ సవితః ప్రసువ | *(తూర్పు నుండి పడమరకు)* |

*(ఒక సమిధ నేతిలో ముంచి 'స్వాహా' అనునపుడెల్ల హోమములో వ్రేల్చవలెను.)*

అగ్నయే సమిధమాహార్షం బృహతే జాతవేదసే
యథా త్వమగ్నే సమిధా సమిధ్వస ఏవం మామాయుషా
వర్చసా సన్యామేధయా, ప్రజయా పశుభిర్ బ్రహ్మవర్చసేన
అన్నా ద్యేన సమేధయ స్వాహా । అగ్నయ ఇదం నమమ
ఏధోసి ఏధిషీ మహి స్వాహా । అగ్నయ ఇదం నమమ
సమిధసి సమేధిషీ మహి స్వాహా । అగ్నయ ఇదం నమమ
తేజోసి తేజోమయి దేహి స్వాహా । అగ్నయ ఇదం నమమ ॥

ఆపో అధ్యాన్వ చారిషం రసేన సమ సృక్ష్మహి । పయస్మాం అగ్న ఆగమంతం మాసగ్ం సృజ వర్చసా స్వాహా । అగ్నయ ఇదం నమమ॥

సం మా అగ్నే వర్చసా సృజ ప్రజాయాచ ధనేన చ స్వాహా । అగ్నయ ఇదం నమమ ॥

విద్యున్మే అస్య దేవా ఇంద్రో విద్యాత్ సహఋషిభిః స్వాహా। ఇంద్రాయ ఇదం నమమ ॥

అగ్నయే బృహతే నాకాయ స్వాహా । అగ్నయే బృహతే నాకాయ ఇదం నమమ ॥

ద్యావా పృథివీభ్యాం స్వాహా । ద్యావా పృథివీభ్యాం ఇదం నమమ॥

ఏషాతే అగ్నే సమిత్తయా వర్ధస్వ చాప్యాయస్వ చ తయాహమ్ వర్ధమానో భూయాస మాప్యాయమానశ్చ స్వాహా। అగ్నయ ఇదం నమమ॥

యోమాఽగ్నే భాగినం సంతమథాభాగం చికీర్షత్య భాగమగ్నే తం కురు మామగ్నే భాగినం కురు స్వాహా । అగ్నయ ఇదం నమమ ॥

సమిధ మాధాయాగ్నే సర్వ్రవతో భూయాసం స్వాహా । అగ్నయ ఇదం నమమ ॥

ఓం భూః స్వాహా । అగ్నయ ఇదం నమమ ॥
ఓం భువః స్వాహా । వాయవ ఇదం నమమ ॥
ఓం సువః స్వాహా । సూర్యాయ ఇదం నమమ ॥
ఓం భూర్భువస్సువః స్వాహా । ప్రజాపతయ ఇదం నమమ ॥

*(అగ్నిహోత్రమునకు తూర్పు మొదలుకొని పది దిక్కులలో ప్రదక్షిణముగా అక్షతల నుంచుచు)*

ఓం అగ్నయే నమః । ఓం జాతవేదసే నమః ॥
ఓం హుతాశనాయ నమః । ఓం హుతభుజే నమః ॥
ఓం కృష్ణవర్త్మనే నమః । ఓం జ్వాలా జిహ్వాయ నమః ॥
ఓం హిరణ్య రేతసే నమః । ఓం హిరణ్య శ్మశ్రవే నమః ॥
ఓం హవ్యవాహనాయ నమః । ఓం హరిపింగళాయ నమః ॥

*(ఒక సమిధను నేతిలో ముంచి - అగ్నిలో నుంచి)*

అగ్నయే వ్రతపతయే నమః । అగ్నయే స్వాహా । అగ్నయ ఇదం నమమ । అగ్ని మావాహయామి । స్థాపయామి । పూజయామి॥

*(తూర్పు మొదలు పది దిక్కులనుండి మంటలోనికి నేతిలో ముంచిన సమిధలను వదలుచు)*

**1.** ఇంద్ర :

ఓం ఇంద్రం పూర్వదిక్పతిమ్ । లోకపాలక మావాహయామి। స్థాపయామి । పూజయామి । ఇంద్రాయ స్వాహా । ఇంద్రాయ ఇదం నమమ॥

**2. అగ్ని :**

ఓం అగ్నిం ఆగ్నేయ దిక్పతిమ్ । లోకపాలక మావాహయామి। స్థాపయామి । పూజయామి । అగ్నయే స్వాహా । అగ్నయ ఇదం నమమ॥

**3. యమ :**

ఓం యమం దక్షిణ దిక్పతిమ్ । లోకపాలక మావాహయామి। స్థాపయామి । పూజయామి । యమాయ స్వాహా । యమాయ ఇదం నమమ ॥

**4. నిర్ఋతి :**

ఓం నిర్ఋతిం నైఋతి దిక్పతిమ్ । లోకపాలక మావాహ యామి । స్థాపయామి । పూజయామి । నిర్ఋతయే స్వాహా । నిర్ ఋతయ ఇదం నమమ ॥

**5. వరుణ :**

ఓం వరుణం పశ్చిమ దిక్పతిమ్ । లోకపాలక మావాహయామి। స్థాపయామి । పూజయామి । వరుణాయ స్వాహా । వరుణాయ ఇదం నమమ ॥

**6. వాయు :**

ఓం వాయుం వాయవ్య దిక్పతిమ్ । లోకపాలక మావాహ యామి । స్థాపయామి । పూజయామి । వాయవే స్వాహా । వాయవ ఇదం నమమ ॥

**7. కుబేర :**

ఓం కుబేరం ఉత్తర దిక్పతిం । లోకపాలక మావాహయామి।

స్థాపయామి । పూజయామి । కుబేరాయ స్వాహా । కుబేరాయ ఇదం నమమ ॥

**8. ఈశాన :**

ఓం ఈశానం ఈశాన దిక్పతిం । లోకపాలక మావాహయామి। స్థాపయామి । పూజయామి । ఈశానాయ స్వాహా । ఈశానాయ ఇదం నమమ ॥

**9. ఇంద్రావిష్ణు :**

ఓం ఇంద్రావిష్ణుం ఊర్ధ్వ దిక్పతిం । లోకపాలక మావాహయామి। స్థాపయామి । పూజయామి । ఇంద్రా విష్ణవే స్వాహా । ఇంద్రా విష్ణవ ఇదం నమమ ॥

**10. అగ్నావిష్ణు :**

ఓం అగ్నావిష్ణుం అధోదిక్పతిం । లోకపాలక మావాహయామి। స్థాపయామి । పూజయామి । అగ్నావిష్ణవే స్వాహా । అగ్నావిష్ణవ ఇదం నమమ ॥

నవగ్రహాధిపతీన్ దేవాన్ ఆవాహయామి । నవగ్రహేభ్యః స్వాహా । నవగ్రహేభ్యః ఇదం నమమ ॥

*(ఒక సమిధను నేతిలో ముంచి 'స్వాహా' అనునపుడెల్ల అగ్నిలో వేయవలెను.)*

**1. ఆదిత్యుడు :**

ఓం ఆకృష్ణేన రజసా వర్తమానో నివేశయ న్నమృతం మర్త్యంచ । హిరణ్యయేన సవితా రథేన ఆదేవో యాతి భువనాని పశ్యన్ । ఆదిత్యాయ స్వాహా । ఆదిత్యాయ ఇదం నమమ ॥

**2. సోముడు :**

ఓం ఆప్యాయస్వ సమేతుతే । విశ్వత స్సోమ వృష్ణియమ్ । భవా వాజస్య సంగథే । సోమాయ స్వాహా । సోమాయ ఇదం నమమ ॥

**3. అంగారకుడు :**

ఓం అగ్నిర్మూర్ధా దివః కకుత్పతిః పృథివ్యా అయం అపాగ్ం రేతాగ్ంసి జిన్వతి । అంగారకాయ స్వాహా । అంగారకాయ ఇదం నమమ॥

**4. బుధుడు :**

ఓం ఉద్బుధ్యస్వాగ్నే ప్రతిజా గృహ్యేన మిష్టాపూర్తే సగ్ం సృజేథా మయంచ । పునః కృణ్వగ్స్త్వా పితరం యువాన మన్వాతాగ్ం సీత్వయి తంతుమేతమ్ । బుధాయ స్వాహా । బుధాయ ఇదం నమమ ॥

**5. బృహస్పతి :** *('స్వాహా' చెప్పినపుడు మోదుగమాదలు నేతితో)*

ఓం బృహస్పతే అతియదర్యో అర్హాద్ద్యుమ ద్విభాతి క్రతు మజ్జనేషు। యద్దీదయ చ్ఛ వసర్త ప్రజాత తదస్మాసు ద్రవిణం ధేహి చిత్రమ్ । బృహస్పతయే స్వాహా । బృహస్పతయ ఇదం నమమ ॥

**6. శుక్రుడు :** *(మంచి గంధముతో)*

ఓం ప్రవశ్శుక్రాయ భానవే భరధ్వం హవ్యం మతిం చాగ్నయే సుపూతం । యోదైవ్యాని మానుషా జనూగ్ంషి । అంతర్విశ్వాని విద్మనా జిగాతి । శుక్రాయ స్వాహా । శుక్రాయ ఇదం నమమ ॥

**7. శని :** *(జమ్మి లేక రావిపుల్ల నూనెతో)*

ఓం శమగ్ని రగ్నిభి స్కరశ్చన్న స్తపతు సూర్యః । శం వాతోవా త్వరపా అపస్రిధః । శనైశ్చరాయ స్వాహా । శనైశ్చరాయ ఇదం నమమ॥

**8. రాహువు :** *(రావిపుల్ల నేతితో)*

ఓం కయానశ్చిత్ర ఆభువదూతీ సదా వృధస్సఖా । కయాశ చిష్ఠయా వృతా । రాహవే స్వాహా । రాహవ ఇదం నమమ ॥

**9. కేతువు :** *(రావిపుల్ల నేతితో)*

ఓం కేతుం కృణ్వన్న కేతవే । పేశోమర్యా అపేశసే । సముషద్భిరజా యథాః । కేతవే స్వాహా । కేతవ ఇదం నమమ ॥

**గాయత్రి :** *(నేతితో)*

ఓం స్వాహా । ఓం భూః స్వాహా । ఓం భూర్భువః స్వాహా ॥ ఓం భూర్భువస్సువః స్వాహా ॥ ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వ రేణ్యం। భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ స్వాహా। గాయత్ర్యై స్వాహా । గాయత్ర్య ఇదం నమమ ॥

**వివిధ దేవతలు :** *(నారాయణ, వాసుదేవ, విష్ణు మంత్రములు)*

ఓం నమో నారాయణాయ స్వాహా । *(రావిపుల్ల)*

ఓం నమో భగవతే వాసుదేవాయ స్వాహా । *(రావిపుల్ల)*

ఓం విష్ణవే నమః స్వాహా । *(రావిపుల్ల)*

యజ్ఞం పాహి శతక్రతో విష్ణవే స్వాహా । *(రావిపుల్ల)*

**మహాలక్ష్మి :** *(తామర పువ్వులను నేతితో)*

ఓం శ్రియః స్వాహా । ఓం శ్రీం హ్రీం క్లీం మహాలక్ష్మీః ఏ హ్యేహి సర్వసౌభాగ్యం దేహి మే స్వాహా ॥

**గణపతి :** *(తెల్లజిల్లేడు లేక రావిపుల్ల)*

ఓం శ్రీం హ్రీం క్లీం గ్లాం గం గణపతయే వరవరద సర్వజనంమే వశమానయ స్వాహా ॥

**గరుడుడు :** *(ఏలకులు, నెయ్యి)*

ఓం క్షిం క్షిప స్వాహా । గరుడాయ స్వాహా । గరుడాయ ఇదం నమమ ॥

**సుదర్శనము :** *(పచ్చ కర్పూరము - నెయ్యి)*

ఓం క్ష్రాం సహస్రార హుం ఫట్ స్వాహా । సుదర్శన చక్ర రాజాయ స్వాహా । సుదర్శన చక్రరాజాయ ఇదం నమమ ॥

**లక్ష్మీనృసింహ :** *(రావిపుల్ల లేక ఉత్తరేణి పుల్ల, నెయ్యి)*

ఓం శ్రీం క్ష్రౌం శ్రీం ॥ ఉగ్రం వీరం మహావిష్ణుం । జ్వలంతం సర్వతో ముఖమ్ । నృసింహం భీషణమ్ భద్రం । మృత్యుమృత్యుమ్ నమామ్యహమ్। శ్రీ లక్ష్మీనృసింహాయ స్వాహా। లక్ష్మీ నృసింహాయ ఇదం నమమ ॥

**హయగ్రీవ :** *(సరస్వతి ఆకు, నెయ్యితో)*

ఓం శ్రీం హ్సౌం శ్రీం ॥ ఉద్గిర ప్రణవోద్గీథ । సర్వ వాగీశ్వరేశ్వర। సర్వవేద మయాఽచింత్య । సర్వం బోధయ బోధయ । శ్రీ హయశీర్ష వాగీశ్వరాయ స్వాహా । హయశీర్ష వాగీశ్వరాయ ఇదం నమమ ॥

**బాలగోపాలము :** *(తేనె, నెయ్యితో మూడు సార్లు)*

ఓం క్లీం కృష్ణాయ, గోవిందాయ, గోపీజన వల్లభాయ స్వాహా ॥

**వశ్యముఖి :** *(కొబ్బరి కురిడీముక్క, నెయ్యి)*

ఓం శ్రీం రాజముఖి । వశ్యముఖి । రాజవశ్యముఖి స్వాహా ॥

**శ్యామలా :** *(కొబ్బరి కురిడీముక్క, నెయ్యి)*

ఓం ఐం హ్రీం శ్రీం ఓం నమో భగవతి, శ్రీమాతంగీశ్వరి, సర్వజన మనోహరి, సర్వ ముఖరంజని, సర్వరాజ వశంకరి, సర్వ స్త్రీ పురుష వశంకరి, సర్వ దుష్టమృగ వశంకరి, సర్వసత్త్వ వశంకరి, సర్వలోక వశంకరి, సర్వం మే వశమానయ స్వాహా ॥

**వాగ్వాదిని :** *(సరస్వతి ఆకు, నెయ్యి)*

ఓం ఐం క్లీం సౌః వదవద వాగ్వాదిన్యై స్వాహా । వాగ్వాదిన్య ఇదం నమమ ॥

**వాగీశ్వరి :** *(సరస్వతి ఆకు, నెయ్యి)*

ఓం ఐం ఓష్ఠా పిధానా నకులీ । దంతైః పరివృతా పవిః । సర్వస్మై వాచ ఈశానా । చారుమామిహ వాదయేత్ ॥ నకులీ వాగీశ్వర్యై స్వాహా । వాగీశ్వర్య ఇదం నమమ ॥

**సరస్వతి :** *(సరస్వతి ఆకు, నెయ్యి)*

ఓం ప్రణోదేవీ సరస్వతీ । వాజేభి ర్వాజినీవతీ । ధీనా మవిత్ర్యవత్ । సరస్వత్యై స్వాహా । సరస్వత్య ఇదం నమమ ॥

**గౌరి :** *(పసుపు లేక రావిపుల్ల, నెయ్యి)*

ఓం గౌరీ మిమాయ సలిలాని తక్ష త్యేకపదీ ద్విపదీ సా చతుష్పదీ । అష్టాపదీ నవపదీ బభూవుషీ సహస్రాక్షరా పరమే వ్యోమన్ । గౌర్యై స్వాహా। గౌర్య ఇదం నమమ ॥

**ప్రత్యంగిరా :** *(తిప్పతీగె కాని రావిపుల్ల గాని నేతితో)*

ఓం యాం కల్పయంతి నోఽ రయః క్రూరాన్ కృత్యాన్ వధూమివ। తాం బ్రహ్మణాప నిర్ణుద్మః ప్రత్యక్కర్తార మృచ్ఛతు ॥ ప్రత్యంగిరా ఉగ్ర కృత్యాయై స్వాహా । ప్రత్యంగిరా ఉగ్రకృత్యాయ ఇదం నమమ ॥

*(నేయితో హోమము చేయుచూ)*


1\. ఓం భూరన్న మగ్నయే పృథివ్యై స్వాహా । భువోఽన్నం వాయవే అన్తరిక్షాయ స్వాహా । సువరన్న మాదిత్యాయ దివే స్వాహా । భూర్భువ స్సువరన్నం చంద్రమసే దిగ్భ్య స్వాహా । నమో దేవేభ్యః స్వధా పితృభ్యో భూర్భువ స్సువరన్నమోమ్ ॥

2\. ఓం భూరగ్నయే పృథివ్యై స్వాహా । భువో వాయవే అన్తరిక్షాయ స్వాహా । సువరాదిత్యాయ దివే స్వాహా । భూర్భువస్సువః చంద్రమసే దిగ్భ్య స్వాహా । నమో దేవేభ్యః స్వధా పితృభ్యో భూర్భువస్సువ రగ్నమోమ్ స్వాహా ॥

3\. ఓం భూరగ్నయేచ పృథివ్యైచ మహతేచ స్వాహా । భువో వాయవేచాన్తరిక్షాయచ మహతేచ స్వాహా । సువరాదిత్యా యచ దివేచ మహతేచ స్వాహా । భూర్భువస్సువ శ్చన్ద్ర మసేచ నక్షత్రేభ్యశ్చ దిగ్భ్యశ్చ

మహతేచ స్వాహా । నమో దేవేభ్య స్స్వధా పితృభ్యో భూర్భువసువ ర్మహరోమ్ ॥

*(అక్షతలు, జలము తీసుకొని అగ్నిహోత్రము చుట్టును నాలుగు దిక్కులలో చతురస్రముగా క్రింది విధముగా చల్లుచు)*




అదితే అనుమన్యస్వ *(ఉత్తరము నుండి దక్షిణమునకు)*
అనుమతే అనుమన్యస్వ *(తూర్పు నుండి పడమరకు)*
సరస్వతే అనుమన్యస్వ *(దక్షిణము నుండి ఉత్తరమునకు)*
దేవ సవితః ప్రసువ *(పడమర నుండి తూర్పునకు)*

*(అయిన తరువాత నమస్కరించి ఈ స్తోత్రము చెప్పవలెను.)*

యత్తే అగ్నే తేజస్తేనాఽహం తేజస్వీ భూయాసమ్ । యత్తే అగ్నే వర్చస్తేనాఽహం వర్చస్వీ భూయాసమ్ । యత్తే అగ్నే తరస్తేనాఽహం తరస్వీ భూయాసమ్ ॥ మయి మేధామ్ మయి ప్రజామ్ మయ్యగ్నిస్తేజో దధాతు । మయి మేధామ్ మయి ప్రజామ్ మయి ఇంద్రః ఇంద్రియం దధాతు ॥ మయి మేధామ్ మయి ప్రజామ్ మయి సూర్యోభ్రాజో దధాతు।

మానస్తోకే తనయే మాన ఆయుషి మానో గోషు మానో అశ్వేషు రీరిషః। వీరాన్మానో రుద్రభామితో వధీర్ హవిష్మన్తో నమసా విధేమతే ॥ త్ర్యాయుషం జమదగ్నేః కశ్యపస్య త్ర్యాయుషం, యద్దేవానాన్త్ర్యా యుషంతన్మే అస్తు త్ర్యాయుషం ॥ మేధావీ భూయాసం । తేజస్వీ భూయాసం । వర్చస్వీ భూయాసం । బ్రహ్మ వర్చస్వీ భూయాసం । ఆయుష్మాన్ భూయాసం । అన్నాదో భూయాసం । యశస్వీ భూయాసం । సర్వసమృద్ధో భూయాసమ్ । పునస్త్వాదిత్యా రుద్రా వసవస్సమింధతాం పునర్బ్రహ్మాణో వసునీథయజ్ఞైః । ఘృతే నత్వన్తనువో వర్ధయస్వ సత్యా స్సంతు యజమానస్య కామా స్వాహా। అగ్నయే వసునీథాయేదం ॥

స్వస్తి శ్రద్ధాం మేధాం యశః ప్రజ్ఞాం విద్యాం బుద్ధిం శ్రియం ।
బల మాయుష్యం తేజ ఆరోగ్యం దేహి మే హవ్యవాహన ॥

యస్య స్మృత్యాచ నామోక్త్యా తపో హోమ క్రియాదిషు ।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే హుతాశనమ్ ॥

మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం హుతాశన ।
యద్హుతంతు మయాదేవ పరిపూర్ణం తదస్తుతే ॥

లోకా స్సమస్తా సుఖినో భవంతు

*(మూడు పర్యాయములు)*

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.